క్లుప్తంగా

బీఎల్‌ఎఫ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీశైలం

అచ్చంపేట రూరల్: బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎలిమినేటి శ్రీశైలంను ఆ పార్టీ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ ఆదివారం ప్రకటించారు. తొలి జాబితాలో 18 మందిలో శ్రీశైలం పేరును ఖరారు చేశారు. 2018 ఎన్నికల్లో బీఎల్‌ఎఫ్ నియోజకవర్గ అభ్యర్థిగా శేఖర్ పోటీ చేశారు. ప్రస్తుతం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీశైలం బరిలో ఉండనున్నారు. పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన శ్రీశైలం జాన పద కళాకారుల సంఘంలో పని చేస్తూ బీఎల్‌ఎఫ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు.

స్థల పరిశీలన



చారకొండ: మండలంలోని జేపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం గ్రామంలో సర్పంచ్ రవీందర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో బాలేమియా, మాజీ ఎంపీటీసీ నూర్పాల్, నాయకులు తదితరులు ఉన్నారు.

బూత్ కమిటీల ఎంపిక



తాడూరు: మండల కేంద్రంలో ఎంపీటీసీ రేణుక, కాంగ్రెస్ నాయకులు చంద మల్లయ్య, మల్లేష్, నారాయణల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బూత్ స్థాయి కమిటీలను 15 మంది సభ్యుల చొప్పున కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అండర్ డ్రైయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం



చారకొండ: మండల కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ డ్రైయినేజీ నిర్మాణ పనులను ఆదివారం సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, యాదగిరి, శ్రీను తదితరులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

కల్వకుర్తిరూరల్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షుడు వర్షపాకుల శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువవికాసం, చేయూత పథకాలతో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. రోజురోజుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని పేర్కొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

తెలకపల్లి: ముదిరాజుల సింహగర్జన సభ వాల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. మండలంలోని గౌతంపల్లి, పెద్దూరు గ్రామాలలో ముదిరాజు సంఘం నాయకులు బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించే ముదిరాజు సింహగర్జన సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

అచ్చంపేట రూరల్: పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ మోపతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని దేవులతాండ, మన్నెవారిపల్లి గ్రామ శివారులో ఆయన పత్తి పంటను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తికి క్వింటాలుకు రూ.11వేలు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. నాయకులు నిరంజన్, కాశన్న, శ్రీనయ్య, ఆంజనేయులు, అశోక్, వీరయ్య, అంజమ్మ, సక్రి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగికి ఉత్తమ అవార్డు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న ఆఫీసు సూపరింటెండెంట్ పీటీ కుమార్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజశేఖర్, ఈడబ్ల్యూబీ మెంబర్స్, సిబ్బంది పీటీ కుమార్‌ను అభినందించారు.

ఖాళీ ప్లాట్లు.. దోమలతో పాట్లు



పట్టణంలో ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు



అచ్చంపేట టీచర్స్ కాలనీలో ఇళ్ల మధ్యన ఉన్న ప్లాట్‌లో పెరిగిని పిచ్చిమొక్కలు

అచ్చంపేట రూరల్: జనావాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు, లోతట్టు ప్రాంతాల్లో నిలుస్తున్న వరద నీటితో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విష కీటకాలకు ఆవాసంగా మారుతున్నాయి. పట్టణంలోని శివారు కాలనీలు, అభివృద్ధి చెందిన కాలనీల్లోనూ పాట్లు తప్పడం లేదు. మరోవైపు దోమలు, ఈగలు వృద్ధి చెందడం, విష సర్పాల సంచారంతో భయాందోళన చెందుతున్నారు. దోమల కారణంగా సాయంత్రం నుంచే ఇళ్ల తలుపులు మూసుకునే దుస్థితి నెలకొంది.

వివరాలు ఇలా..

అచ్చంపేట పట్టణంలోని టీచర్స్‌కాలనీ, మారుతీ నగర్, మధురానగర్, వెంకటేశ్వరనగర్ కాలనీ, సాయినగర్, పాత బజార్, జూబ్లీనగర్, వలపట్ల, ఆదర్శనగర్ కాలనీతో పాటు నూతనంగా వెలిసిన కాలనీల్లో సమస్యలు తీవ్రంగానే ఉన్నాయి.

వ్యర్థాలతో దుర్వాసన

శివారు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ముందుజాగ్రత్తగా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆయా స్థలాల్లో పొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు బయటకు పోయే మార్గాలు లేక రోజుల పాటు నిల్వ ఉంటుంది. దీనికి తోడు ఇరుగు, పొరుగు ఇళ్ల వారు చెత్తా చెదారం, ఇతర వ్యర్థాలను అక్కడే పడేస్తుండటంతో దుర్వాసన వస్తుంది. పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన బాధ్యత సంబంధిత యజమానులదే అయినప్పటికీ వారు పట్టించుకోవడం లేదు. కొన్ని సందర్భాలలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ప్రొక్లెయిన్‌తో శుభ్రం చేస్తున్నారు. ఆ ఖర్చును ఇంటి స్థల, ప్లాట్ల యజమానులు భరించాల్సి ఉంటుంది. కాగా ఇలా చోట్ల చేయడంతో ఖర్చు ఎక్కువ అవుతుండటంతో వదిలేస్తున్నారు.

నోటీసులు అందజేశాం

పట్టణం విస్తరిస్తోంది. ఖాళీ స్థలాలు, ప్లాట్ల యజమానుల వివరాలు మా వద్ద లేవు. తెలిసిన వారికి ఇప్పటికే నోటీసులు అందించాం. యజమానులు తప్పని సరిగా ఖాళీ స్థలాలు శుభ్రం చేయించుకోవాలి. నిబంధనలు పాటించకపోతే జరిమానాలు విధిస్తాం.

– శ్రీహరిరాజు,
కమిషనర్, అచ్చంపేట మున్సిపాలిటీ

ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష చెల్లించాలి



కల్వకుర్తిరూరల్: ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరహర దీక్ష చేపట్టారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసేవరకు రిలేదీక్షలు కొనసాగుతాయని విద్యావంతుల నాయకులు రాజేందర్, సత్యం, మొగులయ్య, అనంతరాములు, లింగం అన్నారు. దీక్షకు బీజేపీ నాయకులు ఆచారి, దుర్గాప్రసాద్, నర్సింహ, రవిగౌడ్, కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఉద్యమనాయకులు బాలయ్య, సుధాకర్, జంగయ్య, సదానందంగౌడ్ తదితరులు మద్దతు తెలిపారు.

రక్తదాన శిబిరం ప్రారంభం



పెద్దకొత్తపల్లి: పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరంలో 52 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్యుడు వంశీకుమార్, శబ్బీ, ఖాజా, ఖలీల్, వికార్, ఖయ్యూం, శేఖర్, జగదీష్, పృథ్వీరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని కొరటికల్‌కు చెందిన కొంకి గంగయ్యపై శనివారం అదే గ్రామానికి చెందిన కొంకి బాలస్వామి రాయితో దాడిచేసి గాయపర్చాడు. ఆదివారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు.

పోటెత్తిన భక్తులు

పెద్దకొత్తపల్లి: మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ జాతర సందర్భంగా ఆదివారం భక్తులు పోటెత్తారు. యాసంగి సీజన్ పనులు ప్రారంభం కావడంతో రైతులు, వ్యవసాయ కూలీలు వివిధ ప్రాంతాల నుంచి ప్రైవేట్ వాహనాలలో పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గద్వాల, పెబ్బేరు, వనపర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల నుంచి భక్తులు తరలిచ్చారు.

ఎన్నికల కోసమే దళితబంధు

కల్వకుర్తిరూరల్: ఎన్నికల కోసమే దళితబంధు, గృహలక్ష్మి, బీసీబంధు పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ప్రభుత్వ సొమ్ము ఇవ్వడం దారుణమన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.


నేటి నుంచి క్రికెట్ లీగ్



ఊర్కొండ: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నుంచి జడ్చర్లలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టోర్నీకి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షుడు కుడుముల తిరుపతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు దయ్యాల యాదయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం రెడ్డి, వీరస్వామి దేవాలయ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, ఉరుకొండ పేట మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జంగయ్య, ఆరిఫ్, శ్రీనివాస్ యాదవ్, బవంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన వారికి సన్మానం

పెద్దకొత్తపల్లి: ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన 5 మంది యువకులు ప్రతిభ కనబరిచారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించిన వెంకటస్వామి, కృష్ణప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, రాము, రాముడులకు ఆదివారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఎదుట దీంతో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి వారిని అభినందించి సన్మానించారు. ఎంపీటీసీ శిరీషశివశంకర్, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, కృష్ణయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, నాగరాజు పాల్గొన్నారు.



షఫీయుర్ రెహ్మాన్

లింగాల: లింగాల మండలం కోమటికుంటకు చెందిన ఎండి షఫీయుర్ రెహ్మాన్ (24) ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. రెహమాన్ తండ్రి హసీముద్దీన్ 18 ఏళ్ల కిందట చనిపోయాడు. తల్లి కమరున్నీసా బేగం రెహమాన్ డిగ్రీ వరకు చదివించింది. రెహమాన్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకట్టుకుంటున్న గుండం జలపాతం



అమ్రాబాద్: ప్రకృతిరమణీయతకు పేరొందిన నల్లమలలో గుండం వాగు జలపాతం ఎంతగానో ఆకట్టుకుటుంది. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం జంగంరెడ్డిపల్లి అటవీ ప్రాంతంలో జలపాతం కనులవిందు చేస్తోంది. పచ్చని చెట్లు, ఎత్తైన కొండల మధ్యన ఆహ్లాదంగా జలపాతం సవ్వడి మనస్సుకు మరింత హాయినిస్తోంది.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం సమీపంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు కేవీపీఎస్ జెండాను ఎగరవేశారు. అంటరానితనం, కులవివక్షత రూపుమాపేందుకు నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో జగన్, కురుమయ్య, ఆంజనేయులు, చిన్నయ్య, ఆంజనేయులు, రామేశ్వరయ్య, బాలరాజు, రాధాకృష్ణ పలువురు పాల్గొన్నారు.

హైదరాబాద్ సభకు తరలిన ముదిరాజ్‌లు

వెల్దండ: సికింద్రాబాద్‌లోని పరేడ్‌మైదానంలో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం తరలివెళ్లారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్‌ముదిరాజ్, జిల్లా నాయకులు బాల్‌రాజు, శ్రీనివాస్, ఎర్రశ్రీనుముదిరాజ్, శంకర్‌ముదిరాజ్, గణేష్, శివ, చంద్రశేఖర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

తాడూరు: సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో నిర్వహించిన ముదిరాజు ఆత్మగౌరవ సభకు ఆయా గ్రామాల నుంచి ముదిరాజు యువకులు తరలి వెళ్లారు. ఆంజనేయులు, పర్వతాలు, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఆశావర్కర్ల సమ్మె



చారకొండలో ఆశావర్కర్ల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



తెలకపల్లిలో..



వెల్దండలో

కల్వకుర్తిరూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు ఆదివారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, నర్సింహ, సురేందర్‌గౌడ్, రవిగౌడ్, పాపిదేవ్, విజయ్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నానియాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో ఆశావర్కర్లకు కాంగ్రెస్ మండల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వెంకట్ గౌడ్, బాల్‌రాం, శ్రీను తదితరులు ఉన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఆశావర్కర్లకు మద్దతు ప్రకటించారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. బాలమణి, శకుంతల, చంద్రకళ, సువర్ణ, వరలక్ష్మి, అనురాధ, గౌరమ్మ, శోభ, జయశ్రీ, కృష్ణవేణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో ఆశావర్కర్లు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో స్వప్న, సుజాత, యాదమ్మ, తదితరులు ఉన్నారు.

వంగూరు: నిరవధిక సమ్మెలో భాగంగా 14వ రోజు ఆశావర్కర్లు వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు బాలస్వామిలు మద్దతు ప్రకటించారు. ఉమాదేవి, సుమలత, అలివేలమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం'



ఊర్కొండ పీఏసీఎస్ గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఊర్కొండ: అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్, ఎంపీపీ రాధా జంగయ్య, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. బొమ్మరాసిపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, జగబోయిన్‌పల్లిలో నూతనంగా నిర్మించబోయే ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. యాదవ సంఘం భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాంను సింగిల్ విండో చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రాజయ్య, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కేసీఆర్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎంపీడీఓ ప్రభాకర్, ఎంపీఓ వెంకటేష్, పీఆర్ ఏఈ ఉపేందర్, కో ఆప్షన్ కలింపాషా, వీరారెడ్డి, జనార్దన్ రెడ్డి, గిరినాయక్, జంగయ్య, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సుస్థిర పాలన



అచ్చంపేటలో ఐసీడీఎస్ ఉద్యోగులు, టీచర్లతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బాలరాజు

అచ్చంపేట రూరల్: బీఆర్‌ఎస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 400 అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు, టేబుళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందికి జీతభత్యాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మనోహర్, గోపిశెట్టి శివ, రాజేశ్వర్‌రెడ్డి, సీడీపీఓలు లక్ష్మి, దమయంతి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని కొండనాగులలో ఆదివారం గ్రామ పంచాయతీ, మసీద్ కమ్యూనిటీ హాల్, ఆంజనేయస్వామి కమ్యూనిటీ హాల్, చెన్నకేశవస్వామి ఆలయ ప్రహరీ, మైనార్టీ శ్మశాన వాటికల నిర్మాణాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శంకుస్థాపన చేశారు. అచ్చంపేటలో ఈనెల 10న మంత్రి కేటీఆర్ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, సర్పంచ్ రేవతి, ఉప సర్పంచ్ యూసుఫ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుదర్శన్‌రావు, నాయకులు చంద్రమోహన్, రామాస్వామిగౌడ్, నారాయణగౌడ్, జగదీష్, చందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



తెలకపల్లి: మండల కేంద్రంలో కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో ఆదివారం గ్రామానికి చెందిన పలువురు యువకులకు కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ఎత్తపు లక్ష్మయ్య, సలీం, సైదులు, మనికంఠ, ప్రసాద్, చింటు, శివప్రసాద్, ప్రకాష్, నికిల్ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, వెంకటయ్యగౌడ్, స్వామి, బండారు బాలరాజు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఆదివారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జూపల్లి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి భూమిపూజ



కోడేరు: మండల కేంద్రంలో రూ.1.75 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం ఆర్డీఓ నాగరాజు భూమిపూజ చేశారు. పనులు త్వరగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి, ఆర్‌ఐ సురేందర్, ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, సురేష్‌శెట్టి, పర్వత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

తాడూరు: మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన యువకులు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యార రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. వెంకటేష్, యువకులు పాల్గొన్నారు.

హిందువుల చైతన్యం కోసమే రథయాత్ర



మన్ననూర్‌లో రథయాత్రకు స్వాగతం పలుకుతున్న స్థానికులు



అచ్చంపేట అంబేడ్కర్ చౌరస్తాలో..

అచ్చంపేట రూరల్: విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ అచ్చంపేట ప్రఖండ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శౌర్య జాగరణయాత్రను వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని భ్రమరాంబ దేవాలయం నుంచి యాత్రను ప్రారంభించారు. శోభాయమానంగా యాత్ర సాగింది. కార్యక్రమంలో వెంకటేశ్వరశర్మ, నల్లపు శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ, గోపాల్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మన్ననూర్: హిందువులను చైతన్యం చేసేందుకే విశ్వహిందు పరిషత్ నేతృత్వంలో శౌర్య జాగరణ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షుడు మిరియాల సుధాకరయ్య, సంభు వెంకటరమణ అన్నారు. ఆదివారం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయానికి రథయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సనాతన ధర్మం పాటించడంతో పాటూ భజనలు, భక్తి భావం కలిగి ఉండాలని వివరించారు. ఆలయ అధ్యక్షుడు సురేష్, శ్రీనివాసులు, శేఖర్, నర్సింహ్మ, పర్వతాలు, నారాయణ రెడ్డి, సంబు శోభ, ప్రభావతమ్మ, జయమ్మ, సురేష్, బాలకృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వంట కార్మికుల సమ్మె



కల్వకుర్తిలో కార్మికులతో కలిసి భోజనం చేస్తున్న ఆచారి

కల్వకుర్తిరూరల్: పట్టణంలో నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు ఆదివారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి మద్దతు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు సంఘీభావం ప్రకటించారు. వంటావార్పు చేసిన నిరసన తెలిపారు. కార్మికులతో కలిసి భోజనం చేశారు.

తాడూరు: మండలంలోని ఎమ్మార్పీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వంట కార్మికులు తిరుపతమ్మ, వెంకటమ్మ, రాములమ్మ, కురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో వంట కార్మికులకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య సంఘీభావం ప్రకటించారు. కార్మికులు సరస్వతి, గీతారాణి, స్వప్న, ప్రశాంతి, పార్వతమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



తాడూరులో

వంగూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళమ్మ, నాగమ్మ, అలివేలు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.